# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

**అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ**

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**01 -10-2026 నుండి 07-10-2026**

**గత మూడు రోజులుగా వాతావరణం**

గత మూడు రోజులుగా తెలంగాణలో సాధారణ ఎండతో కూడిన వాతావరణం కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు సుమారు 35 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ట ఉష్ణోగ్రతలు 22-23 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యాయి.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన**

రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలో పాక్షికంగా మేఘావృత వాతావరణం కొనసాగుతుంది. అక్టోబర్ 3 న అక్కడక్కడా ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన రోజుల్లో వర్షపాతం తక్కువగా ఉండి, ఎండతో కూడిన వాతావరణం కొనసాగుతుంది.

**సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత: 34°C-36°C**

**సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత: 22°C-26°C**

**మొదటి రోజు (01/10/2026 08:30 గంటల నుండి 02/10/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**రెండవ రోజు (02/10/2026 08:30 గంటల నుండి 03/10/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 30–40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడా కురిసే అవకాశం ఉంది.

**మూడవ రోజు (03/10/2026 08:30 గంటల నుండి 04/10/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 30–40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడా కురిసే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు (04/10/2026 08:30 గంటల నుండి 05/10/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

**ఐదవ రోజు (05/10/2026 08:30 గంటల నుండి 06/10/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

కూరగాయలు

- రాబోయే ఐదు రోజులలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున కూరగాయ పంటల్లో పూత, పిందె దశలు ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. కావున నేలలో తగినంత తేమ ఉండేలా నీటిపారుదల ఇవ్వాలి. నీటి ఎద్దడి ఉన్న ప్రాంత రైతులు సంప్రదాయ నీటి పారుదల పద్ధతులు కాకుండా బింధు మరియు తుంపర సేద్యం వంటి పద్దతులను పాటించాలి.
- అదేవిధంగా, ఈ వాతావరణ పరిస్థితులు తెల్లదోమ, తామరపురుగులు వంటి రసం పీల్చే పురుగుల వ్యాప్తికి అనుకూలంగా ఉంటాయి. వీటి యొక్క నివారణకు పంటలో నీలం మరియు పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి, ఉధృతి అధికమైతే ఇమిడాక్లోప్రిడ్ 17.8 ఎస్. ఎల్ ను 0.5 మి. లీ/లీటర్ నీటికి కలిపి పిచికారీ  చేసుకోవాలి.
- మిరప

  - వాతావరణ సూచనలను దృష్టిలో ఉంచుకుని, నల్ల తామర పురుగు, తెల్లదోమ మరియు నల్లి పురుగుల ఉధృతిని క్రమం తప్పకుండా గమనించాలి.
  - నల్ల తామర పురుగు పర్యవేక్షణకు నీలం రంగు జిగురు అట్టలు ఎకరానికి 8–10, తెల్ల దోమకు పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 8–10 ఏర్పాటు  చేయాలి.
  - నల్ల తామర పురుగు ఉధృతి అధికంగా ఉంటే, స్పైనోసాడ్ 45% SC @ 0.3 మి.లీ/లీటరు మరియు తెల్లదోమ ఉధృతి అధికంగా ఉంటే స్పైనెటోరామ్ 11.7% SC @ 0.5 మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
  - పొడి మరియు వేడి వాతావరణంలో లేత ఆకులపై నల్లి పురుగు ఉధృతిని గమనించి, అవసరమైతే స్పైరోమెసిఫెన్ 22.9% SC @ 1.0 మి.లీ/లీటరు లేదా అబామెక్టిన్ 1.9% EC @ 0.5 మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పండ్లు

- మామిడి

  - ఆకుగూడు కట్టే పురుగుల గూళ్లను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ./లీ. లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. పిచికారీ చేయాలి.
  - చెట్టు బెరడులో ఉన్న తేనె మంచు పురుగులను నివారించడానికి ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

- జామ
  - టీ దోమ మరియు గజ్జి తెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండు పుల్లలను సేకరించి నాశనం చేయాలి. ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5–1.0 మి.లీ./లీ. + (కార్బెండజిమ్ + మాంకోజెబ్) @ 2 గ్రా./లీ. చొప్పున పిచికారీ చేయాలి. వర్షం పడే సమయంలో పురుగుమందులు పిచికారీ చేయకూడదు.
  - జామ తోటలో పండు ఈగను పర్యవేక్షించడానికి, ఎకరాకు 4–8 చొప్పున మిథైల్ యూజినాల్ లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలి.

- నిమ్మ మరియు బత్తాయి - స్వల్ప వర్షపాతం లేదా జల్లులు కురిసే అవకాశం ఉన్నందున, వర్షం తగ్గిన తర్వాత, నిమ్మ తోటలలో గజ్జితెగులు సోకకుండా, ముందు జాగ్రత్తగా కాపర్ఆక్సిక్లోరైడ్ 50 WP @ 3 గ్రా/లీ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

తోట పంటలు, సుగంధ ద్రవ్య మరియు ఔషధ మొక్కలు

- పసుపు
  - వర్షాభావ పరిస్థితి వారం మొత్తం కొనసాగుతున్నందున అవసరమైన మేరకు నీటిపారుదల అందించాలి. తేలికపాటి నేలలైతే 3 నుండి 5 సార్లు, బరువైన నేలలైతే 2 నుండి 3 నీటి తడులు ఇవ్వాలి.
  - పసుపులో కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.5 మి.లీ./లీటరు లేదా ఫ్లుబెండమైడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి ఆకుల మీద పిచికారీ చేసుకోవాలి.

- అల్లం - అల్లంలో ఆకుముడత పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.5 మి.లీ./లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారీ చేసుకోవాలి.

- ఆయిల్ పామ్ - మొక్కల్లో మొవ్వ కుళ్లు మరియు గెల కుళ్లు లక్షణాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. లక్షణాలు గమనించినట్లయితే, నివారణకు ప్రొపికోనాజోల్ + డైఫెనోకోనాజోల్ @ 1 మి.లీ./లీటర్ లేదా కార్బెండాజిమ్ + మాంకోజెబ్ @ 3 గ్రా./లీటర్, మొక్క మొవ్వు భాగం మరియు గెలలు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి.

- పూలు - పోషకాలు సమానంగా అందిచడానికి మరియు మొక్కలు వెంటనే గ్రహించడానికి వీలుగా, బిందు సేద్యం ద్వారా నేరుగా నీటిలో కలిగే ఎరువులను అందించాలి.